



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 27, మే, 2025


## టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను
# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

2లో



## జిల్లాలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్
# డెవలప్మెంట్ బృంద సభ్యుల విస్తృత పర్యటన




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) - జిల్లాలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ( ఎం ఓ ఆర్ డి ) కేంద్ర బృందం సభ్యులు రాకేష్ కుమార్ అండర్ సెక్రటరీ ( బడ్జెట్) మరియు అమిత్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ జిల్లాలోని చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. నాలుగు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మొదటిరోజు బృంద సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిలను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు , పథకాలను బృంద సభ్యులకు వివరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జలశక్తి కేంద్రమును బృంద సభ్యులు పరిశీలించారు.

2లో

## ఏసీబీకి పట్టుబడిన
# ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణ

గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్‌కు కుదుర్చుకున్న బేరం



ఖమ్మం రూరల్ సూర్య మేజార్ న్యూస్ : ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ అరుణను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి నేరుగా పట్టుకున్నారు. రూరల్ మండలం తలంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2000 గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డిడి కోసం సబ్ రిజిస్టర్ అరుణను ఆశ్రయించగా రూపాయలు 50,000 డిమాండ్ చేసింది దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీను ఆశ్రయించారు.

2వ పేజీలో...



## ప్రజాస్వామ్యంలో
# ఇది దారుణం

మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )- సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడితోపాటు, కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలోతీవ్రంగా ఖండించారు.ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ చేయడం దారుణమైన చర్య అని, ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయిన సంకేతం మాత్రమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పు తెస్తోందని పేర్కొన్నారు. పోలీసు అన్నలారా మీరు తెలంగాణ మట్టిలో పుట్టినవారని, మీ కుటుంబాల కష్టాలు, బాధలు మీరు మరిచిపోవద్దని, అధికారుల ఆదేశాల పేరిట సత్యం పక్కకు నెట్టి, అన్యాయానికి బానిసలవుతుడటం బాధాకరమని తెలిపారు.

2లో



## ఆంధ్రలో ముగ్గురు సైబర్ నేరస్తులను
# అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం సూర్య బ్యూరో : ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో,

2లో



# పురుగు మందుల షాపుల్లో తనిఖీలు

ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముదిగొండలో ఫెర్టిలైజర్స్ షాపులను వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ, అధికారులు తనిఖీ చేశారు. అనంతరం బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సరిత,ఎస్ఐ అనంత రాములు, తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మొదటి పేజీ తరువాయి



అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఇది దారుణం

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగతమని, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే నాయకులను బండ బూతులు తిట్టిస్తూ చితకబాదడం బాధాకరమైనచర్య అన్నారు. సభ్యసమాజం తలదించుకునే పని అని వ్యాఖ్యానించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కుట్ర రాజకీయాలకు, రాజ్యాంగం తాళాలు వేసేది కాదని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ తప్పక మూల్యం ఇక తప్పదని హెచ్చరించారు.

## ఏసీబీకి పట్టుబడిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణ




మొదటి పేజీ తరువాయి

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యవర్యంలో డాక్యుమెంట్స్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావు ద్వారా గిఫ్ట్ డిడి రిజిస్ట్రేషన్ కు 30,000 రూపాయలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాక్యుమెంట్స్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావు ద్వారా 30 వేల రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డిఎస్పి వై రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు గత తొమ్మిది నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీపై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రలో ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

మొదటి పేజీ తరువాయి

కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని, వయసు 38 సం.రాలు అరెస్టు చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సం.రాలు మరియు సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సం.రాలతో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

## జిల్లాలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ బృంద సభ్యుల విస్తృత పర్యటన





మొదటి పేజీ తరువాయి

డి ఆర్ డి ఏ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చండుగొండ మండలం తిప్పనపల్లి మరియు రావికంపాడు గ్రామాలలో బృంద సభ్యులు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తిప్పనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకం వేతన దారులు, స్వయం సహాయక సంఘ మహిళలు మరియు ఎన్ ఎస్ ఏ పి పెన్షనర్లతో ముచ్చటించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇంట్లో పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద ఏర్పాటుచేసిన ఊరగాయ తయారీ యూనిట్ను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ, అవెన్యూ తోటలు మరియు ప్రాథమిక పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన కిషన్ షెడ్ పనులను మరియు పౌల్ట్రీ షెడ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రావికంపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మునగ తోటల పెంపకం, పశువుల షెడ్, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, కొబ్బరి గట్టు తోటల పెంపకం ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో డి ఆర్ డి ఓ విద్యాచందన , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పీ.ఏ సభ్యత్వాన్ని స్వీకరించిన జిల్లా న్యాయవాది యెర్రా కామేష్




**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) సభ్యత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్ మరియు న్యాయవాది పగిడిపల్లి శ్రీకాంత్‌లు సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ నందు ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ చేతుల మీదుగా సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా యెర్రా కామేష్ మాట్లాడుతూ ఐ.ఎల్.పీ.ఏ వంటి రాజ్యాంగపరమైన విలువలకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలో సభ్యత్వం పొందడం గర్వకారణమని, మహాత్మా జ్యోతిరావ్ పూలే, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు మన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, వారు ప్రతిపాదించిన సమానత్వం, స్త్రీ, పురుష సమానహక్కులు, నిరుపేదలకు న్యాయానుకూల అవకాశాలు ఇవన్నీ నేడు మరింత అవసరమైన అంశాలని. ఈసిద్ధాంతాల ఆధారంగా న్యాయ సేవలను ప్రజల దాకా తీసుకెళ్లేందుకు,అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించే దిశగా పని చేయడానికి ఐ.ఎల్.పీ.ఏ వేదికగా కృషి చేస్తామని తెలియజేశారు. జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ వారిని అభినందిస్తూ,ఐ.ఎల్.పీ.ఏ సంస్థలో నూతనంగా చేరిన న్యాయవాదులు సమాజసేవ పట్ల ఉన్న నిబద్ధత అభినందనీయమన్నారు. పూలే%–%అంబేద్కర్ మార్గదర్శకత్వంలో సమానత్వం కోసం నిరంతరంగా పోరాడే ఈసంస్థలో వారి భాగస్వామ్యం ఎంతో శక్తినిచ్చే అంశమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మారపాక రమేష్ కుమార్, సభ్యత్వ ఇంచార్జ్ సాధిక్ పాషా, న్యాయవాదులు అంబటి రమేష్, మహిళా న్యాయవాది సరిత,వడ్లకొండ హరిప్రసాద్, కనకం చిన్ని కృష్ణ, ధరావత్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

### ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు

లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్లవరం గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న లింగం నితిక్ రెడ్డి %o/శీ% శ్రీనివాసరెడ్డి వికలాంగుడు అయిన తనకు వికలాంగుల పింఛను మంజూరు కొరకు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేయడం జరిగింది. పాల్వంచ చెందిన జక్కుల రాము ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తన యొక్క దరఖాస్తు తిరస్కరించారని, వికలాంగుడు అయిన తనకు వికలాంగుల కోటాలో రుణం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న పావురాల రామతులసమ్మ తాను రజక కులస్తురాలని అని తాను తమ కులవృత్తి ఇస్త్రీ పనిచేసుకుంటూ తన ముగ్గురు కూతుర్లను పోషించుకుంటున్నానని, కావున ఇస్త్రీ పనిచేసుకునుట కోసం పాల్వంచ మున్సిపాలిటీ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒక గదిని కేటాయించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మునిసిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం గాంధీనగర్ లో నివాసం ఉంటున్న నడిగిరి మణికంఠ తాను హీమో పీలియా అనే వ్యాధితో బాధపడుతున్నానని, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలి తొడ భాగం విరిగి ఇటువంటి పని చేసుకోలేకపోతున్నానని కావున తనకు వికలాంగుల పింఛన్ దరఖాస్తు చేసుకున్నందుకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యశాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలో నివాసం ఉంటున్న సోళ్ళ రత్నమ్మ తమకు అశ్వాపురం మండలం చింతిరియాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 80/3,80/4 లలో ఎకరం మూడు గుంటల భూమి ఉన్నదని, ఇట్టి భూమి తన పెద్ద అక్క యాడెల్లి మరియమ్మ ఉన్నది. ఆమె చనిపోయినందున తన అక్క పేరుమీద ఉన్న పట్టా భూమిని వారి పేరు మీద మరియు వారసుల పేరు మీద పట్టా మార్పిడి చేయటం కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్) - ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ సోమవారం నాడు ఇల్లందు పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఏడో వార్డుకు చెందిన ప్రజా జ్యోతి విలేకరి బత్తుల రాధాకృష్ణ మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న హరిప్రియ, దిండిగాల రాజేందర్ విలేఖరి సగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా 22వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు లలిత్ పాసి తండ్రి మోతిలాల్ పాసి గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి లలిత్ పాసి తండ్రి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం తొమ్మిదవ వార్డుకు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు ఎస్కే మహబూబ్ (తెలంగాణ పాన్ షాప్ )కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించగా ఆయన గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మహబూబ్ సతీమణికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జే కే శ్రీనివాస్, మరో ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య,టిఆర్ఎస్ పార్టీ మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ , గిన్నారేపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, ఎస్.కె చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, సుందరగిరి శ్రీను, రామ్ లాల్ పాసి, నాగపురి కన్నయ్య, కొండూరు రవికాంత్, బజారు సత్యనారాయణ గౌడ్, నెమలి నిఖిల్, ఇల్లందు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె ఘాజీ, పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, ఇల్లందు మండల పార్టీ ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, నాయకులు పొందూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- జూన్ 2వ తేదీ నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు మూడు రోజుల వరకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్) బి. శివకేశవరావు అన్నారు. సోమవారం గౌతంపూర్, తిలక్ నగర్ సేవ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు సాయంత్రం నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ. మజ్జి మురళీ, సేవకో-ఆర్డినేటర్ సి.హెచ్. సాగర్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జె. రాంబాబు, స్పోర్ట్స్ మెంబర్స్ కె.శ్రీనివాస్ రెడ్డి, సేవ సెక్రెటరీ వై. అనిత అదేవిధంగా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా ఆటో : ముజాహిద్





**వికలాంగులను కలెక్టర్ కార్యాలయానికి తన ఆటోలో ఉచితంగా తీసుకెళ్లిన ముజాహిద్**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - స్వతహాగా వికలాంగుడైన ముజాహిద్ ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటు మరోపక్క తన ఆటో ద్వారా ఉచితంగా గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు ఆటో రవాణా సౌకర్యాన్ని నిత్యం కల్పిస్తున్నాడు. తనకు చేతనైన సామాజిక సేవ లో భాగంగా ఎండాకాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, అక్కడ దక్కడ కనబడే రహదారుల గుంతలను తన ఆటో ద్వారా మట్టిని తీసుకొచ్చి పూడ్చడం లాంటి పనులను చేస్తూ తన జన్మను స్వార్థం చేసుకుంటున్న ముజాహిద్ కు హ్యాట్సాఫ్ . ఇల్లందు నియోజకవర్గంలోని వికలాంగులను ఒకచోట చేర్చి సంగంగా ఏర్పాటు చేసి ఆ సంఘానికి అధ్యక్షుడి గ ఎన్నుకోబడ్డాడు. ఎన్నుకున్న వికలాంగులకు ఆయన దిక్సూచిగా వుంటూ ప్రభుత్వ నుండి అందే సంక్షేమ పథకాలను చేరవేస్తూ, వికలాంగుల లబ్ధిదారులకు రావలసిన పథకాల విషయంలో తన ఆటో ద్వారా వికలాంగులను ఎక్కించుకొని కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ వికలాంగులకు పథకాలు చేరేంతవరకు నిత్యం శ్రమిస్తూనే వస్తూనే ఉంటాడు ముజాహిద్. సోమవారం వికలాంగుల సమస్యలను కలెక్టర్ కు వివరించేందుకు ఆ సమస్యలను సాధించెందుకు తన ఆటోలో వికలాంగులను ఎక్కించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కు తీసుకెళ్లాడు. కావలసిన పత్రాలను నింపి వారి ద్వారా సంతకాలు తీసుకొని వికలాంగుల చేత జిల్లా కలెక్టర్ ముందర ఇబ్బందులను వివరించేంత వరకు వారు వెంట వున్నారు.పట్టణంలోని 14వ నెంబర్ బస్తికి చెందిన రాజేష్ లౌద్, రవి కి బ్యాటరీ బండ్లు లేకపోవడం వల్ల బ్యాటరీ బండ్ల కోసం ధరకాస్తులు పెట్టుకోగ కలెక్టర్ స్పందించి వారం పదిరోజుల్లో మంజూరుచేస్తామని హామీ ఇచ్చారని ముజాహిద్ తెలిపారు. సుదిమల్ల గ్రామానికి చెందిన బల్లెం సరోజ కు మానసికబాలుడిని కలిగిన ఆమె ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకోగ మంజూరు చేస్తానని హామీచ్చినట్లు తెలిపారు. గుండాలకు చెందిన వికలాంగురాలైన కమలకు సదరం సర్టిఫికెట్లో పర్సెంటేజ్ తక్కువుందని తెలపడంతో కలెక్టర్ ఫిబ్రవరిలో కలువమని అన్నారని తెలిపారు. రాజీవ్ నగర్ కు చెందిన మానసికవికలాంగుడయిన బాబు కు పర్సెంటేజ్ తక్కువ ఉండడంతో సదరం కు రీ స్లాట్ బుకచేయడం జరిగిందని, వీరిని త్వరలో క్యాంపునకు పిలుస్తామని అధికారులు తెలిపారని అన్నారు. ఇలాంటి వికలాంగులకు సేవ చేస్తున్న వికలాంగుడు ముజాహిద్ కు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఉచిత మ్యాజిక్ 4 వీలర్ అందిస్తే ఇంకొక 10 మంది వికలాంగుల కు సేవ చేసేస్తూ తన కుటుంబానికి ఆసరాగా వుంటాడని ప్రభుత్వానికి విన్నపం.ఈ కార్యక్రమం లో సంగం ఉపాధ్యక్షుడు వెంకన్న, శీను, కుంజా హైమావతి, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన పాయం






గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు నుండి కొమరారం, శెట్టిపల్లి, శంభుని గూడెం, వెన్నెల బైలు మీదుగా గుండాలకు నూతన ఆర్టీసీ బస్ సర్వీసును పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులతో కొమరారం నుండి గుండాల వరకు బస్సులో ప్రయాణించి లింగాపురం పోతురాజు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు లో ప్రయాణికులతో ఆప్యాయతగా మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొమరారం నుండి శెట్టిపల్లి వరకు బస్ సర్వీసును తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారితో మాట్లాడి ఈ ప్రాంతానికి బస్ సర్వీసును ఏర్పాటు చేశామని నేడు ప్రజల సమక్షంలో బస్ సర్వీస్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని తెలియజేశారు. బస్సు ప్రయాణించే రోడ్డు మార్గంలో గ్రామస్తులు ఎమ్మెల్యే గారిని స్వాగతిస్తూ పూలమాలలతో వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం నల్లచెలక, శంభుని గూడెం, గుండాల ఎస్టీ కాలనీ, మటన్ లంక, జామరిగూడెం గ్రామాలలో 35 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రహదారులను ప్రారంభించారు. గుండాల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ తిరుమల, ఆర్టీసీ కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏవో వెంకటరమణ, పి ఆర్ డి ఈ రామనాథం ఏఈ వినీత్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ,పిఎస్ఆర్, పివిఆర్ మండల కోఆర్డినేటర్ ఖదీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధార అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పాయం పర్యటన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# వై.ఎన్.ఎస్.ఏ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

**పలువురి అభినందనలు**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ ) - భద్రాద్రి జిల్లాలో ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్ సైన్స్ ప్రగ్రెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న . హెచ్ఆర్. జి. సుగుణారావు వై.ఎన్.ఎస్.ఏ కోర్సు పూర్తి చేసి మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు.ఆదివారం సాయంత్రం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో ఈ సర్టిఫికెట్ను అందుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిద్దార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకుడు, తూమాట్ల వెంకన్న ఆధ్వర్యంలో, ప్రముఖ ట్రైనర్ డాక్టర్ ఎస్ చెన్న అప్పారావు నేచరల్ హీలింగ్ సెంటర్ ద్వారా యమమోటో న్యూ స్కాల్ ఆక్యూపంచర్ బెసిక్ అండ్ అడ్వాన్స్ కోర్సులు పూర్తిచేసి ఈ సర్టిఫికెట డా.అనిల్ కుమార్, డా.ఆరూరి సుధాకర్, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండా నాగేశ్వరరావు, ఎం. నరసయ్య, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, అర్జున్ రావుల చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నాడు. కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం లు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**ములకలపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట నియోజకవర్గం ఏమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల ప్రకారం ములకలపల్లి మండలం జగన్నాధపురం, పాత గంగారాం పంచాయతీ లలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ నాయకులు కొప్పుల రాంబాబు , సున్నం బుచ్చి బాబు, పిడియాల బుజ్జి బాబు,అడపా సావిత్రి , షేక్ పర్వీన్ బేగం, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొరంపల్లి చెన్నారావు, జగన్నాధపురం కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షులు పామర్తి కృష్ణా రావు,ఉపాధ్యక్షులు కౌలూరి ప్రసాద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కణితి సత్యనారాయణ,గుంట్రు ముతయ్య, మడకం శ్రీను ,సున్నం నాగేష్, మీడియం రాజులు,ఎస్ కే జానీ, ఎస్ కే జమాల్,మడకం రవి, మడకం నర్సింహా రావు,మడకం సురేష్ ,పెనుబల్లి వెంకటేష్ , పాలగాని శోభనద్రి, తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ చార్జీ అమానుషం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** రాజన్న సిరిసిల్ల ఎమ్మెల్య క్యాంప్ కార్యాలయం ముట్టడికి కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషమని వీరి చర్యలకు వత్తాసు పలుకుతున్న పోలీసుల లాఠీచార్జ్ ని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితి నాయకులపై దాడులు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయం పై దాడికి యత్నించిన కాంగ్రెస్ గుండాలను వదిలిపెట్టి అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి చేయడం అనేది హేయమైన చర్య అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కినప్పటి నుంచి అన్యాయాన్ని ఎదిరించిన ప్రతిచోట పోలీసులతో లాఠీచార్జి చేయిస్తుందని, మొన్న లగచర్లలో అమాయక గిరిజనులపై లాఠీచార్జి చేయడంతో పాటు, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కూడా అడ్డుకున్న విద్యార్థులపై కూడా పోలీసులతో లాఠీచార్జి చేయడంఅనేది బాధ్యతలేని సర్కారు వైఫల్యం అని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పోలీసులతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని భవిష్యత్తులో తగిన రీతిలో కచ్చితంగా సమాధానం చెప్పి తీరుతారని హెచ్చరించారు.

# ఇల్లందులో అక్రమ మద్యం పట్టివేత



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) :** మహబూబాబాద్ నుండి ఇల్లెందుకు అక్రమంగా తరలిస్తున్న రూ. 3 లక్షల 72 వేల విలువగల అక్రమ మద్యాన్ని సోమవారం సాయంత్రం పట్టుకున్నట్లు ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. యధావిధిగా వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ నుండి ఇల్లందువైపు వస్తున్న ఎర్టిగా వెహికల్ నెంబర్ టిఎస్ 28 ఎం 7477 వావానమును ఆపి తనిఖీ చేయగా వాహనంలో అక్రమ మద్యం బాటిల్స్ ఉన్నాయి. వాటిని తనిఖీ చేయగా ఇంపీరియల్ బ్లూ ఆరు బాక్సులు, ఎంసీ విస్కీ 4 బాక్సులు, రాయల్ స్టాగ్ క్వాటర్ బాక్స్ ఒకటి, మెన్షన్ హౌస్ బ్రాందీ బాక్సులు ఏడు, ఆఫీసర్ ఛాయిస్ బాక్సులు 5, నాకౌట్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ బాక్సులు 16, 5000 బీర్ బాక్స్ లు 5, డీకే క్వార్టర్ 192 బాటిల్స్ , విడిగా ఉన్న మ్యాన్షన్ హౌస్ 20 క్వాటర్ బాటిల్స్ , రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్ 10 , ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ 20 .బాక్సులను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి బోడ బాలాజీ సన్నాఫ్ సామ్య, మణుగూరు కి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వీటి విలువ సుమారు రూ 3,లక్షల,72 వేలు గా ఉంటుందని, ఎస్సై సూర్య, ఇతర పోలీసు సిబ్బంది ఈ తనిఖీలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# ఈ నెల 30న ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా గుండాలలో జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనండి : తుడుండెబ్బ, రైతుకూలి సంఘం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మధ్య భారతంలోని ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో సహజ వనరులను కొల్లగొట్టడానికి అడ్డుపడుతున్న ఆదివాసులను వారికి అండగా నిలుస్తున్న మావోయిస్టులను నిర్మూలించడానికి బహిరంగ ముహూర్తాలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు మోదీ–అమిత్ షాలు కామ్రేడ్ నంభాల కేశవరావు హత్యపై హర్షా ద్వానాలు వ్యక్తం చేయడం ఎంతో శోచనీయం అని తుడుండెబ్బ నాయకులు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో 200 సంవత్సరాల క్రితం పోరాటం ప్రారంభించిన ఆదివాసులకు అండగా నిలబడ్డ అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ళను సైతం తెల్లదొరలు దేశద్రోహులుగా /రాజా ద్రోహులుగా చిత్రించారు. ఆదివాసుల స్వతంత్ర పరిపాలనా వ్యవస్థను కుప్పకూల్చిన బ్రిటిష్ వలస పాలకుల నుండి విముక్తి పొందామంటున్నారు మన పాలకులు. మన రాజ్యాంగం 5,6 వ షెడ్యూల్ల ద్వారా ఆదివాసి ప్రాంతాలకు,నివాసాలకు,జన సమూహాలకు పలు రక్షణలు కల్పించింది. పలు చట్టాలతో పాటు,ప్రత్యేక అధికారాలనిచ్చింది. 2024 జనవరిలో కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆపరేషన్ కగార్ ద్వార లక్షలాది ఎకరాల్లో సాయుధ బలగాల శిబిరాలు ఏర్పడి అడవులలో స్వతంత్ర జీవనం సాగించే ఆదివాసులను బలవంతంగా క్యాంపులకు తరలిస్తున్నారు. వినని గ్రామాలపై దాడులు, బెదిరింపులు,చివరకు బాంబుల దాడులు చేస్తూ జన జీవితాన్ని అల్లకల్లోల పరుస్తున్నారని వార్తలొస్తున్నాయి. వందలాది మంది ఆదివాసులు, మావోయిస్టులు మరణిస్తున్నారు. ఈ విధ్వంసకాండ ప్రపంచానికి తెలియకుండా మీడియా పైన అనేక ఆంక్షలు ప్రకటిస్తున్నారు. దీనికి పరాకాష్టగానే సి.పి.ఐ(మావోయిస్టు) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ఆయనతో పాటు మరో 27 మందిని ఎన్ కౌంటర్ పేర పట్టుకొని మట్టు పెట్టారని అనేక వార్తలు వెలువడుతున్నాయి. అందుకే ఆపరేషన్ కగార్ ప్రారంభించిన 2024 జనవరి నుండి అన్ని సంఘటనలపై, హత్యలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలని కోరారు. ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 30న ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా తుడుండెబ్బ, రైతుకూలి సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మయ, తుడుండెబ్బ రాష్ట్ర కన్వీనర్ కోడెం వెంకటేశ్వర్లు,తుడుండెబ్బ రాష్ట్ర నాయకులు ముక్తి రాజు, తాటి మధు, గుమ్మడి రామకుమార్, రైతుకూలి నాయకుడు బొమ్మెర్ల లాలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు పురుగు మందులు నాణ్యమైన విత్తనాలు అందిచాలి

### లక్ష్మీదేవి పల్లి మండల తహశీల్దార్ కి వినతి పత్రం

**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–** అఖిల భారత రైతు కూలీ సంఘఓ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీదేవి పల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించి , వినతి పత్రం అందచేశారు .ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు ఉమ్మడి మారయ్య అధ్యక్షతన ధర్నా జరిగింది.ఈ ధర్నానుద్దేశించి అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం స్ )జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఉప్పరబోయిన రా%శీ%మ్మూర్తి, కొమరం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని, సకాలంలో రైతులకు ఎరువులు పురుగు మందులు నాణ్యమైన విత్తనాలను తక్షణమే రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వాలు ప్రకటించకుండా రైతులు అన్ని రకాలుగా మోసం చేసి లబ్ధి పొందిందని అన్నారు,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దేశానికి రైతే వెన్నుముక, దేశానికి రారాజు,రైతు లేనిదే రాజ్యం లేదని, పాలకులు చెప్పేటటువంటి మాటలు ఏవైతే ఉన్నాయో, అవి ఎన్నికల ముందు వాళ్ల పబ్బం గడుపుకోవటం కోసం రైతులని వంచించి,దగా చేసి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మొండిచేయ్యి చూపెట్టి అధికారం చేపట్టాక, ఈరోజు రైతులని కూలీలని ఆదమర్చి రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తూ, రైతు ఆత్మహత్యలకు పురుగుతున్నటువంటి పరిస్థితి నెలకొని ఉందని, ఇట్లాంటి దయానియమైనటువంటి స్థితిలో రైతు కూలీలు తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, తమ రెక్కల కష్టం దక్కాలని, డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు రెండు లక్షల రుణమాఫీ రైతుబంధువు 15 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలని కోరుతూ మండల కేంద్ర%శీ% లో ప్రదర్శన ధర్నాను చేపట్టి,మండల తాహాశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర బుచ్చమ్మ, మంగ వెంకటమ్మ, రమ, మౌనిక, శ్రీను, వెంకన్న ,ధనంజయ, సుమన్, పి వై ఎల్ జిల్లా నాయకులు గుగ్గిల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లెందు మండలంలోని మాణిక్యారం నుండి బోయ తండా మీదుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. గ్రామస్తుల విజ్ఞాపన మేరకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని తొరత గతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాము వెళ్లి సమస్యను చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, మండల రాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఉలింగ సతీష్, హరినాథ్ బాబు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** కొత్తగూడెం ఏరియా లో వున్న కార్మికుల పెండింగ్ సమస్యలు ప్రమోషన్ లు, పినల్ రెంట్ సమస్యలు, మరియు కార్మికుల సంక్షేమం తదితర సమస్యల పరిస్కారం కొరకు ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను కలసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది .దీనిపై జనక్ ప్రసాద్ స్పందిస్తూ కేజీఎం ఏరియా లో వున్న కార్మికుల పెండింగ్ సమస్యల పరిస్కారం కొరకు కార్పొరేట్ లో సంబందిం చిన అధికారు లతో మాట్లాడి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రజాక్ తెలిపారు . ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ రజాక్ తో పాటు ఐ ఎన్ టీ యు సి నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



సోమవారం బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ మరియు ఖమ్మం రూరల్ మండలం లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తేగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మంత్రి ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## మేకల మృతితో విషాదంలో మునిగిన రైతులకు తోడుగా

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండాలో విషా దం నెలకొంది. మేతకు వెళ్లిన సుమారు 75 మేక లు అనుమానాస్పద పరిస్థి తుల్లో మృత్యువాత పడగా, స్థానిక గిరిజన రైతు లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఘట నతో రైతుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. మేకలు మృతి చెందడం వల్ల బాధిత రైతుల ఇళ్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ విషయాన్ని ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ వెంటనే గమనించి, పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధిత రైతులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఉపేందర్ రెడ్డి , రైతులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మూగజీవాల మృతిపై విచారం వ్యక్తం చేసిన ఉపేందర్ రెడ్డి , ఈ దుర్ఘటనలో రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య కు ఘన సన్మానం

**– సినీ సంగీత ప్రేక్షకులను అలరించిన గాన మాధురి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఎస్కే అంజాద్ పాషా కల్చరర్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్త రామదాస్ కళాక్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను ఘనంగా శాలువాలతో సత్కరించారు . అనంతరం గాయని గాయకులు అంజాద్ పాషా , జనార్ధన్ రావు , జాఫర్ , గణపతి రాజు , ప్రకాష్ , వ్యాఖ్యత జీ.రవీందర్ , మాలతీ నాయుడు , కీర్తన , ఝాన్సీ తదితరులు ఆలపించి గాన మాధురి ప్రేక్షకులను అలరించి ఆకట్టుకున్నారు .

# కార్పొరేషన్‌లో శానిటేషన్ కార్మికుల శిక్షణ

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**



ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నమస్తే సంస్థ సనోమవారం నగర శుభ్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మురుగునీటి వ్యవస్థను సురక్షితంగా నిర్వహించటం, స్లడ్జ్ శుభ్రం చేయడం, శుభ్రత పనులకు అవసరమైన పరికరాల వాడకం, ప్రమాదాలను ఎలా నివారించుకోవాలి వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి మురుగు లైన్లను ఎలా శుభ్రం చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా గ్లోవ్స్, బూట్లు, మాస్కులు, ప్రొటెక్షన్ డ్రెస్ వంటివి ధరించడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని వివరించారు.అలాగే విషవాయువుల ప్రమాదాల గురించి, వాటిని గుర్తించే గ్యాస్ డిటెక్టర్లు, ఇతర భద్రత పరికరాలు ఎలా ఉపయోగించాలో కూడా నేర్పిస్తున్నారు.ఈ శిక్షణలో భాగంగా, జాతీయ సఫాయ్ కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ అందిస్తున్న ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి పథకాల గురించి కూడా అవగాహన కల్పిస్తున్నారు. దీని వల్ల శానిటేషన్ సిబ్బందికి భద్రతతో పాటు వారి భవిష్యత్‌కి మద్దతు లభించనుంది.ఈ కార్యక్రమం శుభ్రతా కార్మికుల గౌరవం, భద్రత, అభివృద్ధి కోసం తీసుకున్న మంచి ముందడుగు గా సాగనుంది.

## ప్రజల ఆరోగ్య రీత్యా డాక్టర్స్, ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి - ఎమ్మెల్యే మట్టా

**– పాలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





సత్తుపల్లి పట్టణం లో నూతన నర్సింగ్ కాలేజీ మరియు అంబేద్కర్ భవనం నిర్మాణ జరుగుతుండగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి భవన నిర్మాణ పనులు పరిశీ లించి, సంబంధిత కాం ట్రాక్టర్ లతో భవన నిర్మాణ పనులు గురించి తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని మాత శిశు వార్డ్ ను పరిశీలించి ఆసుపత్రి లో డెలివరీ జరిగిన బాలింత లు మరియు పుట్టిన పసిబిడ్డ ల ఆరోగ్యం ఒక డాక్టర్ గా స్వయంగా వారి ఆరోగ్యం పరిశీలించి పలు ఆరోగ్య సూచనలు తెలియజేసి స్వయంగా వైద్య పరీక్షలు అందించి, పసి బిడ్డ లు ఎత్తుకొని లాలించిన అమ్మ లాంటి ఎమ్మెల్యే రాగమయి ప్రేమ, బాధ్యత అందరిని ఆకట్టుకుంది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ ని కలుసుకొని ఆసుపత్రి లోని రోగుల వివరాలు తెలుసుకొని ఎప్పటికప్పుడు ప్రజలు ఆరోగ్య రీత్యా డాక్టర్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలియజేసారు.

## వైరా ఎస్సై ని మర్యాదపూర్వ కలిసిన సిపిఐ నాయకులు



**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):–**

వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి రామారావును సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టుపల్లి రాఘవరావు ,గారాపాటి అశోక్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సమాఖ్య విఓ అధ్యక్షురాలిగా బల్లి మనిషా ఎన్నిక

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల సమాఖ్య విఓ అధ్యక్షురాలిగా బల్లి మనీషా ఎన్నికైయ్యారు. వెలుగు ఆఫీసులో ఏపిఎం జ్యోతి ప్రసన్న అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలి ఎన్నికను నిర్వహించారు. మండల పాడు గ్రామానికి చెందిన బల్లి మనీషా పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఏపీఎం జ్యోతి ప్రసన్న ప్రకటించి అభినందించారు. ఈ సందర్భంగా మండాలపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు మనిషాకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం రమేష్, పెంద్ర ఆదినారాయణ, ఎక్కిరాల శివ, హరినాద్, తోట నాగేశ్వరరావు, ఎర్రన్న, శ్యామ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిశ్వర ఆలయ హుండీ లెక్కింపు

**–రూ.1.60 లక్షలు ఆదాయం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

నీలాద్రిశ్వర ఆలయ హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువయున్న నీలాద్రిశ్వరుని ఆలయంలో ఫిబ్రవరి 27నుండి మే 26 తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపులను సోమవారం లెక్కించి1,60, 263 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో రజని కుమారి ప్రకటించారు. సోమవారం సందర్భంగా నీలాద్రిశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సత్తుపల్లి కి చెందిన మరీదు ప్రసాద్ 10,116 రూపాయలు విరాళంగా స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీలాదీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, పర్యవేక్షకులు ఈవో ఈ ఎల్వి వెంకట్రావు, నీలాద్రి ఈవో ఎన్. రజనీకుమారి, కొత్తగూడెం గణేష్ సేవా సమితి, అర్చకుడు ఉప్పల ఆదిత్య శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి......

### -మరొకరికి గాయాలు....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-



ఖమ్మం నుండి బోనకల్లు వెళ్లే రహదారిపై నిత్యం ఘోర ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు పందిళ్ళపల్లి గ్రామ వైకుంఠధామం సమీపంలో సోమవారం జరిగిన ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. బోనకల్ నుండి ఖమ్మం వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో ఎస్ కే అఫ్జల్ పాషా 30 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి స్వస్థలం ఖమ్మం రమణగుట్ట ప్రాంతం. మృతి చెందిన వ్యక్తి సెంట్రింగ్ మేస్త్రి గా పనిచేస్తున్నారు. మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన మేకల నాగేశ్వరరావు అనే యువకుడికి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న చింతకాని పోలీసులు గాయాల పాలైన వ్యక్తిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే



వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-

స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకి 50%తోని పచ్చిరొట్ట విత్తనాలను జీలుగులు జనుములు పిండి పెసర తదితర విత్తనాలను సబ్సిడీ తో రైతులకు పంపిణీ కార్యక్రమం చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విత్తనాల ద్వారా భూసారం పెరుగుతుందన్నారు.ప్రతి ఒక రైతు పచ్చి రొట్ట విత్తనాలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ కరుణ శ్రీ, ఏవో ముజాఖాన్ ఏఈఓ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో టాటా ఏసీ ఢీ కొని మహిళ మృతి

వైరా టౌన్ (సూర్య న్యూస్):-



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కి చెందిన పదిమల లక్ష్మీ( 54) అనే మహిళ కూరగాయలు తీసుకొని వెళు తుండగా ఖమ్మం ను ంచి తల్లాడ వైపు వస్తున్న టాటా ఏసి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఢీకొన దంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. పదిమల లక్ష్మీ కుమారుడు నాగార్జునా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కితరలించారు

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

### -రాజీవ్ యువ వికాసం అమలు చేయండి: నంబూరి

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 26 :



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం వంటివి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అందునా అనర్హులకు మాత్ర మే ఇస్తూ అర్హులకు మొండి చేయి చూపుతున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు మాత్రమే అందజే యాలని, అధికారులు కాకుండా కాంగ్రెస్ వారితో ఏర్పడ్డ ఇందిరమ్మ కమిటీలతో ఎంపికచేయటం వల్ల పారదర్శకత లోపించిందని, నిరు పేదలైన అర్హులకు కాకుండా భూమి, బిల్డింగ్ లు ఉన్నవారికి, ఉద్యో గస్తుల కుటుంబీకులకు, నాయకుల అనుయాయులకు ఇస్తున్నారని, రాజీవ్ యువ వికాసం లో సైతం సరైన మార్గనిర్దేశికాలు పాటించలేదని వివ రిస్తూ కల్లూరు లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ రాజేందర్ ని కలుసుకొని వినతిపత్రం అందజేయడం జరిగినది, ఆర్డీవో రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా అనర్హులకి ఇచ్చినట్లు మీ దృష్టికి వచ్చిన యెడల ఎవరు కంప్లైంట్ చేసిన అనర్హులను వెంటనే ఆ జాబితా నుండి తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నంబూరి రామలింగేశ్వర రావు, ఈవీ రమేష్ లు మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కి సంబంధిత శాఖ అధికారులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి సైతం కంప్లైంట్ ప్రతిని పంపిస్తామని అర్హులకు కాకుండా అర్హులకు అందించిన యెడల అర్హత ఉండి కూడా మంజూరు కాని వారితో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేప డతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జొన్నలగడ్డ నరేష్ కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, సాలి శివకృష్ణ, చల్లానాగులు, బొర్రా నరసింహారావు, పర్సా రాంబాబు, గుండ పునేని అనిల్, సుబ్బారావు, చారీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మెగా జాబ్ మేళా విజయవంతం

### - 4040 మందికి నియామక పత్రాలు అందజేత

### - జాబ్ మేళా విజయానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన వైరా ఎమ్మెల్యే

వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-



స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సెవెంత్ నుంచి డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఐటిఐ ఎం ఫార్మసీ ఇంటర్ డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని 90 కంపెనీలతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని,ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాల్గొనడం హర్షనియమని కొనియాడారు. సమాచారం అందుకున్న నిరుద్యోగులు ఆన్లైన్ ద్వారా 9400,ఆఫ్లైన్ ద్వారా 3000 వేల మొత్తం 12400 నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు.శనివారం జరిగిన మెగా జాబ్ మేళాలో 8889 మంది ఇంటర్వ్యూకు హాజరై మొదటి విడతగా 2504 అందుకే అదే నియమక పత్రాలు అందజేశామని,రెండవ విడతగా1540 మంది నియమితులయ్యారని,మొత్తం 4040 మందికి నియమక పత్రాలు అందచేయడం జరిగిందని,ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ నాయకులకు అధికారులకు నియోజకవర్గస్థాయి అధికారులకు గ్రామ అధికారులకు పోలీసువారికి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ, వాటర్, భోజనం వసతి కల్పించినారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, రావూరి అజయ్, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### -పంతుల్‌నాయక్‌తండాలో క్రికెట్ పోటీలు ప్రారంభం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే26)మండలంలోని పంతులు నాయక్ తండాలో యువత వచ్చిన అవకాశాలను అందుపుచ్చుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని తోడితలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్‌లు అన్నారు. సోమవారం సింగరేణి మండలం పంతుల్‌నాయక్‌తండాలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభమైనాయి. ఈ పోటీలను టాస్ వేసి వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసికొల్లాసంతో పాటు స్నేహ బావాన్ని పెంపొందిస్తాయన్నారు. యువకులు తమ భావి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. గెలుపోటములు వ్యక్తిగతంగా తీసుకోకుండా క్రీడాస్పూర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో యూత్ నాయకులు తేజావత్ రాంజీలాల్,కెలోత్ కోటేష్,థామస్,శ్రీనివాస్,గణేష్,చందు,శ్యామ్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ





ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం.సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వేంసూరు మండలం కుంచుపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు. తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నానని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 25 లక్షల విలువ గల చెక్కులను అందించిన ఎమ్మెల్యే మట్టా....

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ లో భూములు కోల్పోయిన సుమారు 25 మంది సత్తుపల్లి మండలం రేజర్ల, కొత్తూరు గ్రామ రైతులకు 25 లక్షలు రూపాయలు విలువ గల చెక్కులు ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేసినారు. భూములు కోల్పోయిన రైతులు 7 సంవత్సరాలు గా గత ప్రభుత్వం చుట్టూ, అధికారులు చుట్టూ తిరిగిన వాళ్ళ ను పట్టించుకున్న నాధుడు లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే రాగమయి రైతుల కష్టాలు తెలుసుకొని పెండింగ్ లో వున్న రైతుల చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఈరోజు కొత్తూరు, రేజర్ల రైతులకు అందించినందుకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాగమయి కి, డాక్టర్ మట్టా దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో



సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి భీమిశెట్టి,నరేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు..

# నగరపాలకంలో ప్రజావాణి

సూర్య ప్రతినిధి, ఖమ్మం
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, ఒక్కొక్క దరఖాస్తుదారుతో ప్రత్యక్షంగా చర్చించారు. వారి సమస్యల్ని తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా చూసేలా అధికారులను ఆదేశించారు, ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు .కమాన్ బజార్ ప్రాంతం నుండి వచ్చిన దరఖాస్తుదారు సత్యం తనకు ' టాక్స్' ఎక్కువగా వస్తుందని విన్నవించగా, కమిషనర్ సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను పిలిపించి సమస్యను వెరిఫై చేసి పరిష్కరించాలని ఆదేశించారు. రామన్నపేటకు చెందిన అశోక్ తన ఇంటి నెంబర్ తప్పుగా ఉందని విన్నవించగా దరఖాస్తును సంబంధిత అధికారికి అప్పగించి పరిశీలించాలని సూచించారు. యు.పి.హెచ్ కాలనీకి చెందిన లక్ష్మాచారి తమ ఇంటి పన్ను ఎక్కువగా వస్తోందని, అదే వీధిలోని ఇతరులకు తక్కువగా వస్తుందని ఫిర్యాదు చేయగా, సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను ఆ అంశాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని




ఆదేశించారు. 17వ డివిజన్‌కు చెందిన దరఖాస్తుదారు తమ ప్రాంతంలో చెట్లు రోడ్ల మీదకి వచ్చి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని పేర్కొనగా, సానిటరీ సూపర్వైజర్‌ను ఆ సమస్యను తక్షణమే పరిశీలించి పరిష్కరించేందుకు ఆదేశించారు. అలాగే, ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పలు దరఖాస్తులు వచ్చినందున, వాటిని డీసీపీ కి పంపించి సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు

# మున్నేరు వరద ముప్పు విపత్తు నిర్వహణ, ముందస్తు చర్యలకు ప్రణాళిక..




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
మున్నేరు వరద ముప్పు విపత్తు నిర్వహణ,ముందస్తు చర్యలు ప్రణాళిక తయారి ఒక మాన్యువల్ రూపొందించుట కు ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో స్థానిక తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఏదులాపురం మున్సిపాలిటీలో మున్నేరు వరద ముంపు ప్రాంతాన్ని ఐదు సెక్టార్ లుగా విభజించి ఐదు గెజిటెడ్ అధికారులను సెక్టోరియల్ అధికారులను నియమించి, ప్రతి సెక్టార్ కి అన్ని శాఖల అధికారుతో పాటుగా గజ ఈతగాళ్లతో కూడిన ఒక టీం ని తయారు చేయడం జరిగినది. ముంపు ప్రాంత ప్రజలను అలెర్ట్ చేయడం, వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం, పునరావాస కేంద్రం నిర్వహణ, వరదలో చిక్కుకొన్న వారిని రక్షించడం, రహదారులను బ్లాక్ చేయడం తదితరులు ఈ సమావేశంలో చర్చించడం జరిగినది. . డి ఈ ఇరిగేషన్ , ఎంపీడీవో కుమార్ పాల్గొన్నారు.

# జాస్తిపల్లి గ్రామంలో విషాద ఛాయలు

## -ముంజకాయల కోసం ఆగితే రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారుడు మృతి




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని జాస్తి పల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకట స్వామి భార్య, కుమారుడితో కలిసి ఖమ్మం బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి కామేపల్లి మండలం జాస్తిపల్లి కి వస్తుండగా మార్గం మధ్యలో రఘునాధపాలెం మండలం బూడిదంపాడు పవర్ గ్రీడ్ సమీపంలో ముంజకాయల కోసం ఆగి ఉండగా వెనక నుండి వచ్చి కారు ఢీకొనడంతో తల్లి కుమారుడు అక్కడికక్కడే మృతిచెందారు. వెంకటస్వామికి తీవ్ర గాయాలయ్యాయి ఈ విషయం పాఠకులకు తెలిసిందే. దీంతో జాస్తి పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .ఒకే కుటుంబంలో ఇరువురు మృతి చెందటంతో పాటు కుటుంబానికి పెద్దదిక్కు వెంకట స్వామికి తీవ్ర గాయాలు కావడంతో గ్రామంలో విశాధంగా ఉంది. సమాచారం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,రాష్ట్ర ఆగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డీసీసీబీ డైరెక్ట ర్ మేకల మల్లి బాబు యాదవ్. మాజీ ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ తో పాటు క అన్ని రాజకీయ పార్టీలతో పాటు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తీవ్రదిగ్ భ్రాంతిని వ్యక్తం వ్యక్తం చేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు ఇంతటి శోకసముద్రం ఏ కుటుంబంలో రాకూడదని అందరూ కంటనీరు పెట్టారు.

# రెడ్డి ప్రణీత్ జన్మదిన సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో రెడ్డి ఆనంద స్వామి, భవాని ల కుమారుడు రెడ్డి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ చేసి పండ్లు మిఠాయిలు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి రెడ్డి ప్రణీత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలనుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.




# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తం

**-లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి**
**-డీలర్లు ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మకాలు జరిపితే లైసెన్స్ రద్దు,,**
**-నకిలీ విత్తనాలు అమ్మితే కేసు నమోదు:ఏవో దీపక్ ఆనంద్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



రైతులకు వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న దశలో మండల వ్యవసాయ అధికారి జి దీపక్ ఆనంద్ మండల రైతులకు పలు సూచనలు చేసారు.అతి కొద్ది రోజుల్లో తొలకరి వర్షాలు పడనున్నాయని, దీంతో రైతు ముందస్తుగా దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు పొలాలను సిద్ధం చేసుకున్నారని తెలిపారు.ఇదే సమ యంలో రైతాంగం విత్తనాలు కొనుగోలు చేసే సమయ ంలో కొంత అప్ర మత్తంగా ఉండాలని సూచించారు .విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసే క్రమంలో రైతులు విత్తనాల కు సంబంధించిన(రసీదు)బిల్లులను తప్పనిసరిగా తీసుకో వాలని సూచిం చారు.విత్తనాలను ప్యాకింగ్ చేయకుం డా విడి సంచులలో అమ్మిన విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేస్తే ఆఫర్లు,లక్కీ డ్రా, బహుమతులు వంటి ప్రలోభాలకు లొంగకుండా నాణ్యత కలిగిన మంచి కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు.

పత్తి విత్తనాల ప్యాకెట్ 475 గ్రాముల బరువులు కలిగి ఉండాలని,పాకెట్ ధర ఎంఆర్పి 901 రూపాయలకు మించి అమ్మినా.. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే డీలర్ల లైసెన్సు ను రద్దు చేసి వారిపై కేసు నమోదు చేస్తామని ఏఓ దీపక్ ఆనంద్ పేర్కొన్నారు.

## ఐ.ఎల్.పీ.ఏ సభ్యత్వాన్ని స్వీకరించిన జిల్లా న్యాయవాది యెర్రా కామేష్

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-**




ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) సభ్యత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్, న్యాయవాది పగిడిపల్లి శ్రీకాంత్ లు సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు.ఈసంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ఐ.ఎల్.పీ.ఏ వంటి రాజ్యాంగపరమైన విలువలకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలో సభ్యత్వం పొందడం గర్వకారణమని, మహాత్మా జ్యోతిరావ్ పూలే,డా.బి.ఆర్. అంబేడ్కర్ ఆలోచనలు మన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నా యని,వారు ప్రతిపాదించిన సమానత్వం,స్త్రీ,పురుష సమానహక్కులు, నిరుపేదలకు న్యాయానుకూల అవకాశాలు ఇవన్నీ నేడు మరింత అవస రమైన అంశాలని.ఈసిద్ధాంతాల ఆధారంగా న్యాయ సేవలను ప్రజల దాకా తీసుకెళ్లేందుకు,అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించే దిశగా పని చేయడానికి ఐ.ఎల్.పీ.ఏ వేదికగా కృషి చేస్తామని తెలియ జేశారు.జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ వారిని అభినందిస్తూ, ఐ.ఎల్.పీ.ఏ సంస్థలో నూతనంగా చేరిన న్యాయవాదులు సమాజసేవ పట్ల ఉన్న నిబద్ధత అభినందనీయమన్నారు.పూలే అంబేద్కర్ మార్గ దర్శకత్వంలో సమానత్వం కోసం నిరంతరంగా పోరాడే ఈసంస్థలో వారి భాగస్వామ్యం ఎంతో శక్తినిచ్చే అంశమన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది మారపాక రమేష్ కుమార్,సభ్యత్వ ఇంచార్జ్ సాధిక్ పాషా ,న్యాయవాదులు అంబటి రమేష్,మహిళా న్యాయవాది సరిత,వడ్లకొండ హరిప్రసాద్,కనకం చిన్ని కృష్ణ,ధరావత్ రాధాకృష్ణ,, తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకోడు తండాలో 75 మూగ జీవాల మృతి ఘటనపై ప్రారంభమైన విచారణ..

**-రైతుల తరపున అధికారులకు వివరాలు వివరించిన సయ్యద్ సాదిక్ అలీ..**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, ఖమ్మం రూరల్ మండలంలో గల ఆరె కోడు తండా గ్రామంలో ఇటీవల 75 మూగజీవాలు మృత్యు వాత పడిన అంశం విధితమే.. ఈ ఘటనకు చెందిన అంశంలో సంబంధిత అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఈ అంశం పట్ల రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఘటనా స్థలానికి చేరుకొని అధికారులకు ఘటన అంశాలను వివరించారు.. ఘటన అంశం గురించి స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి లకు ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేసి నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపిన విషయం తెలిసిందే.... మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం కదిలి వచ్చి విచారణను వేగవంతం చేసింది..శనివారం రాత్రి కురిసిన వర్షం కారణమా... మరే ఇతర కారణము చేతనో 75 మూగజీవాలు మేతకు వెళ్లి మృత్యువాత పడడంతో రైతుల ఇంట విషాద ఛాయలు అలుముకోగా.. గిరిజన రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే... గిరిజన రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న మంత్రి పొంగులేటి వారికి ఆర్థిక సహాయం అందించేందుకు త్వరగా విచారణను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించగా... ఆరె కోడు తండాలో ఘటనకు చెందిన విచారణ వేగవంతంగా కొనసాగుతోందని సయ్యద్ సాదిక్ అలీ తెలిపారు. అధికారులు రూరల్ సీఐ రాజు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ హరీష్ లు విచారణ చేపట్టారు. రైతులను పరామర్శించిన వారిలో



సయ్యద్ సాదిక్ అలి వెంట మాజీ ఖమ్మం గ్రైన్ మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి, పంతులు నాయక్ , మాజీ సర్పంచ్. జగన్, కస్నతండా మాజీ ఎంపీటీసీలు అజ్మీర రామ్మూర్తి, ఎంపీటీసీ భాస్కరరావు, అజ్మీర కృష్ణ, ఎర్రబోయిన వెంకన్న , వీర్ల వెంకటప్పయ్య, నాగిరెడ్డి, మక్కాల వెంకన్న, రవి తదితరులు ఉన్నారు.

## శుభ వేడుకలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం కాసిమల్ల రాంబాబు -రోజా ల మనుమరాలు, పాలెం శేఖర్ స్పందనల కుమార్తె సిరి చందన ఓణి అలంకరణ వేడుకకు తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు హాజరైయ్యారు.కార్యక్రమంలో పాల్గొని చిన్నారి సిరి చందన ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిపాటి యోహాన్, దేవ దానం,ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-**





స్థానిక మున్సిపాలిటీ పరిధి లోని తల్లాడ రోడ్ లో ఉన్న సాకే త్ కృష్ణ హాస్పిటల్ లో జూన్ 1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉబ్బిన నరాలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. జూన్ 1 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.

## పూర్వ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..**



మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల పూర్వ విద్యార్థులకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ టి బాలరాజు సోమవారం ఒక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించిన 18 నిండి 25 సంవత్సరాల విద్యార్థులకు శిక్షణా ఏర్పాటు చేస్తున్నామని, టెన్త్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, డిగ్రీ ఫైనల్ ఇయర్, విద్యార్థులు అర్హులన్నారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు 45 రోజులు శిక్షణ ఇచ్చి అనంతరం మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారాన్నారు. ఆసక్తిగల పూర్వ విద్యార్థులు ఈనెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఏమైనా వివరాల కొరకు 9959226851 ను సంప్రదించాలన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 27 మే 2025

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

## -ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేద ప్రజలకు అండగా ఉంటామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో , సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం. కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య. యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు . జక్కంపూడి వెంకటేశ్వర్లు. గుగులోతు రవి పాల్గొన్నారు.

---

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

## -సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్

**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-**



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి పాలక మండలిలను ఏర్పాటు చేసి తగిన స్థాయిలో నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పరచాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి భవనంలో డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు మచ్చ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలు, మండలాల్లో పాలక మండలి లేక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు అందక సమస్యలు పేరుకుపోయినయని, వెంటనే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సీతారామ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన జరిగినాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీతారామ ప్రాజెక్టు తగిన స్థాయిలో నిధులు కేటాయించి కాలువల పనులు పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి సాగర్ కాల్వ ఆయకట్టు ప్రాంతంతో పాటు, కారేపల్లి, కామేపల్లి ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం ఆనాడు మహాప్రస్థానం, రైతు మహా పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం తోనే శంకుస్థాపనలు జరిగాయని గుర్తు చేశారు. గోదావరి నీళ్లు పాలేరుకు అనుసంధానం చేసి బీడు భూములను సాగులోకి తేవాలని కోరారు. ప్రభుత్వం సరైన పద్ధతిలో స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరో సాగునీటి సాధనకై ఉద్యమానికి శ్రీకారం చెబుతామని తెలిపారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిందని, మార్కెట్లో నకిలీ విత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీల మీద నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్, మండలాల స్థాయిలో జూన్ నెలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు దొంతబోయిన నాగేశ్వరావు, తోట నాగేశ్వరరావు, కే.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, వజ్జా రామారావు, బానోతు బాలాజీ, బాదావత్ శ్రీనివాస్, తాతా పద్మ, బోయినపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథ్‌కు అభినందనలు వెల్లువ

## -గునుకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన భారతీయ జనతా పార్టీ నేతలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 26 :**



దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్, భూలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి చెవుల రఘునాథ్ కు ఆల్ ఇండియా సైనిక్ ప్రవేశ పరీక్షలో 154 మార్కులు సాధించి విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు అర్హత పరీక్షకు ఎంపిక అయినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఈ వి రమేష్ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, గుమ్మ రామకృష్ణ వారి నివాస గృహమైనటువంటి అంబేద్కర్ నగర్ కాలనీకి వెళ్లి రఘునాథును రఘునాథ్ తండ్రి నరేష్ను శాలువాతో సత్కరించి విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థికి ప్రోత్సాహం కింద తన విద్యకు అవసరమయ్యే పుస్తకాలను ఐదువేల రూపాయల పైకాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు

# ఐక్య ఉద్యమాల ద్వారా నే అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం

## - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేశంలో ఐసీడియస్ పరిరక్షణ ద్వారా మతా శిశు సంక్షేమం గా ఉండాలి అంటే కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ భద్రత తో ఉండాలని హక్కులు కోసం ఐక్య ఉద్యమలు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యకర్తల శిక్షణా తరగతులు మండలంలోని గోవింద్రాల బంజర లో సోమవారం జరిగాయి. ఈ శిక్షణా తరగతులు లో పాల్గొన్న సింగు నర్సింహా రావు మాట్లాడుతూ 1975 లో దేశంలో ఐసీడియస్ ను ఏర్పాటు చేసి మాతా, శిషు సంరక్షంగా ఉండాలని దేశంలో పుట్టిన ప్రతి బిడ్డా ఆరోగ్యం గా ఉండాలని గర్భిణీ శిశు మరణాలు లేని దేశం గా అభివృద్ధి కావాలి అనే సంకల్పం తో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్, హెల్పేర్ కృషి ఫలితంగా మరణాలు శాతం తగ్గింది అని అన్నారు. 50ఏళ్ళు గా అంగన్వాడీ టీచర్స్ గా వర్కర్స్ పని చేస్తున్న గౌరవ వేతనం పేరుతో చాలి చాలని వేతనం తో శ్రమ దోపిడీ చేస్తున్నారు అని ఆరోపించారు. ఎన్నో రకాల అదనపు పనులు టీచర్స్ పై మోపుతున్నారని ఆన్ లైన్ పేరుతో 24 గంటలు పని మోపుతున్నారని తక్షణమే అదనపు పనులు రద్దు చెయ్యాలని అన్నారు. ఈ తరగతులు లో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతు అంగన్వాడీ టీచర్లను హెల్పర్ లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని బేసిక్ పే వేతనాలు అందించాలని పి ఎఫ్, గ్రాడ్యుటీ, ఆరోగ్య బీమా, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కార్యదర్శి సి హెచ్ సీతామహాలక్ష్మి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, మరియమ్మ, లక్ష్మి, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -కామేపల్లి సొసైటీలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన సొసైటీలో రైతులకు వరి, జీలుగు విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సూచనలు పాటించాలని కోరారు. రైతులు ప్రతి ఏడాది పంట మార్పిడి విధానం పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు. తాహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, ఏపిఎం శ్యామ్, ఎస్సై సాయికుమార్, ఏవో తారా దేవి, సొసైటీ సీఈఓ జి నాగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జి గబ్రు నాయక్. బావ సింగ్ జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,దేవండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ సరి రాం నాయక్, చల్లా మల్లయ్యజక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మే 28న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి అధికారి మాధవి**


జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి

ఖమ్మం (సూర్య బ్యూరో): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10. 00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో సెంటర్ మేనేజర్/ఈ.ఆర్.ఓ./ఎల్.పి.ఓ. సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

సూర్య ప్రతినిధి ఖమ్మం



దశాబ్దాల నిరీక్షణ కు తెరదించుతూ ఖమ్మం రైల్వే స్టేషన్ నుంచి పాత మున్సిపల్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డు విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఈ పనికి ఇటీవలే మార్కింగ్ చేశారు. దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. స్టేషన్కు రైలు వచ్చిందంటే చాలు ఈ ప్రాంతం మొత్తం ఆటోలు,కార్లు, ద్విచక్ర వాహనాలు పాదచారులతో ఎంతో రద్దీగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు దీన్ని 100 అడుగుల రహదారిగా విస్తరించనున్నారు.

## సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

సూర్య ప్రతినిధి



ఖమ్మం
ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్ భార్య ఊహా మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహా ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**-ఉగ్రవాదిని రాజకీయ ప్రచారంగా వాడుకుంటున్న మోడీ.**


**-ట్రంప్ ఒత్తిడితో కాల్పుల విరమణ.**



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతున్నట్లుగా కొన్ని సూచనలు కనపడుతున్నాయని దానికి ఉదాహరణ గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేశారని త్వరలో ఎన్నికలు రానున్న సంకేతాలు కనిపిస్తున్నాయని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవన%శీ% నందు గామాసు జోగయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ కవిత తన తండ్రికి రాసిన లేఖతో బిఆర్ఎస్ పార్టీలో కల్లోలం రేపుతుందని పార్టీలో లుకలుకలు బయటపడ్డాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు అమలు పరచ లేక చతికిల పడిపోయిందని విమర్శించారు. పహల్గాం పర్యాటకులపై జరిపిన ఉగ్రవాదిని బీహార్ ఎన్నిక సభలో తీవ్రవాదాన్ని తుద ముట్టిస్తానని చెప్పడం ఎన్నికల ప్రచార సభగా మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు.పాకిస్తాన్ కి బుద్ధి చెప్పడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విఫలమయ్యారని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పులు విరమణ చేసేందుకు మోడీ ఎందుకు ఒప్పుకున్నారో బహిరంగంగా తెలపాలని ప్రశ్నించారు. ఉగ్రవాదులను సమర్థవంతంగా భారత ప్రభుత్వం ఎదురుకోలేకపోయిందని అన్నారు. మన దేశ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడానికి ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. మన దేశంలో ఐఫోన్ పరిశ్రమ ఏర్పాటు చేయటానికి వీలులేదని ట్రంపు హెచ్చరిస్తున్నారని అన్నారు.దిగుమతి సుంకాల పన్నులు పెంచుతానని భయపెడుతున్నారని అన్నారు. పరిశ్రమలు స్థాపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రిస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో స్థానిక ఎన్నికలపై పార్టీ బలోపేతం కోసం ఇప్పటినుండి కార్యకర్తలు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, మండల కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు,గొల్లపూడి కోటేశ్వరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాల, మేడగాని తిరుపతిరావు, షేక్ నాగులమీరా, దూదిగ%శీ% బసవయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, తరుణ్,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**-చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రైవేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాం పు కార్యాలయంలో ముగ్గురికి చెక్కులు అందజేశారు. నగరంలోని సారధి నగర్ కు చెందిన తంగేళ్లపల్లి కాంతమ్మకు రూ. 31వేలు, ముదిగొండ మండలం చిరుమర్రి కి చెందిన గాలి నాగమ్మకు రూ. 11వేలు, ఎర్రుపాలెం మండలం ఇనగాలికి చెందిన వేమిరెడ్డి జయమ్మకు రూ. 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని, వేగవంతంగా చెక్కులు మంజూరు చేస్తోంది అని అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరాలో కారు పల్టీ,ఇద్దరికీ తీవ్ర గాయాలు



వైరా టౌన్ (సూర్య న్యూస్):- కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం నుంచి హైదరాబాద్ వెళుతు అతి వేగంగా దూసుకొస్తున్న కారు సోమవారం వైరాలోని పాత సెంటర్ వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి ప్రధాన రహదారిపైపల్టి కొట్టింది ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఏపీలోని కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆర్బి కొత్తూరు గ్రామానికి చెందిన మన్యంక సత్యనారాయణ దేవప్రసాద్ లు కారులో హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి గాయపడ్డ వారిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు దీంతో తృటి లో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

## వైరాలో భారత సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ



వైరా టౌన్ (సూర్య న్యూస్):- వైరా పట్టణం పాత శివాలయం రోడ్డు నుండి కొత్త బస్టాండ్ వరకు ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాలు విజయవంతం సాధించినందుకు సోమవారం భారత సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ బండారు నరేష్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గంలో చెందిన ప్రముఖులు రాజకీయ నాయకులు వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని రకాల అని వర్గాలు చెందిన జాతివాదులందరూ ఈ కార్యక్రమంలో మువెన్న జెండాలతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర రావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ వైరా రూరల్ అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్ జూలూరుపాడు అధ్యక్షులు భూక్య రమేష్ కొవ్వూరు నాగేశ్వరావు, బండారు భాస్కర్ లక్ష్మీ నరసయ్య కాపా మురళీకృష్ణ, టిడిపి నాయకులు చెరుకూరి చలపతి, కిలారు సురేందర్ మన్నేపల్లి ప్రదీప్ సిపిఐ నాయకులు మిట్టపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదస్పదన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై.. ఎన్ రాజారాం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి,మే26) సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో గల వివాదాస్పద స్థలాన్ని సోమవారం స్థానిక ఎస్సై ఎన్ రాజారాం పరిశీలించారు.మూతి చంద్రశేఖర్ తన స్వాధీనంలో ఉన్న స్థలంలో గల రేకుల గది ఇంటిని కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఈనెల 24న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రాజారామ్ తెలిపారు.అందులో భాగంగా ఆ స్థలం వద్దకు వెళ్లి పరిశీలన చేసినట్లు పేర్కొన్నారు.ఇరువురిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారణ చేపట్టనున్నట్లు చెప్పారు.

# రైతుగా బతకడమే నేరమా..?


## -వ్యవసాయం చేయడమే నేరమా?, -దిగుమతి కానీ ధాన్యానికి కారకులు ఎవరు?

## -తహసీల్దారును ప్రశ్నించిన రైతన్నలు

## -పేపర్ తో సమాధానం అంటూ మాటలతో సరిపెట్టిన తహసిల్దార్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

రైతు లేనిదే రాజ్యం లేదంటారు కొందరు.వ్యవసాయాన్ని పండగ చేస్తామంటారు మరికొందరు.ఆ పార్టీ ఈ పార్టీ అని లేకుండా అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన మాది రైతు రాజ్యం రైతును రాజును చేయడమే మా లక్ష్యం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలతో తమ రాజకీయ చదరంగంలో రైతును ఒక పావుగా మార్చారు.చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి చులకనగా మారింది రైతు జీవితం.ఈ వ్యవస్థలో ఈజీ మనీ కోసం ఎవరినైనా మోసగించాలి అని ఆలోచన వస్తే చాలు ఎదుటివాడు రైతు అయితే చాలు మన పని అయిపోయినట్లే అనే విధంగా మారింది రైతు జీవితం.రైతు నోటి వెంటే వ్యవసాయం చేయటమే దండగ అనే దుస్థితికి రైతును తీసుకొచ్చారు.రాష్ట్రంలో రైతు పరిస్థితి అంత దయనీయంగా తయారైంది. అందులోనూ ఆ గ్రామ రైతులు చేసుకున్న పాపం ఏమిటో తెలియదు కానీ గత ఐదు,ఆరు సంవత్సరాలుగా రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణాతీతం.ఎక్కడైనా పంట పండించాలంటే రైతులు కష్టపడాలి.ఆ గ్రామంలో మాత్రం పండించిన పంట అమ్మాలి అంటే అష్ట కష్టాలు పడాలి.తమ కష్టాన్ని కాజేస్తున్నారు,తమకు అన్యాయం జరుగుతుంది అంటూ ఎన్నో ఫిర్యాదులు,ఎన్నోసార్లు ధర్నాలు చేసిన ఆ గ్రామ రైతులు మీద మాత్రం అధికారులకు జాలి కలగదు.మేము రైతులమా లేక ఉగ్రవాదులమా? రైతుగా బ్రతకటమే పాపమా? వ్యవసాయం చేయడమే నేరమా? మేము చేసిన పాపం ఏమిటి అని స్థానిక తహసీల్దారిని ప్రశ్నించిన సరైన సమాధానం లేక వ్యవసాయంలో పేపర్లకే పరిమితమైన ఆ గ్రామ రైతు చరిత్ర.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం పాపిరెడ్డి అనే రైతు తెలిపిన వివరాల ప్రకారం తాను కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో బోనస్ తో కలిపి సన్న రకం ధాన్యానికి మంచి ధర లభిస్తుందని సుమారు 15 ఎకరాలు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని 795 బస్తాల(40కేజీ)సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వం నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్రానికి తోలితే, ఫిర్యాదు వచ్చిందని సాకుతో విచారణ జరపటమే కాకుండా వారం రోజుల తర్వాత తేమ శాతం కొద్దిగా పెరిగింది అంటూ ధాన్యం లారీని దిగుమతి కాకుండా తిరిగి వెనక్కి పంపించారని రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు.తన ధాన్యం



దిగుమతి కాకపోవడం వెనక ఉన్న కారణాలు ఏంటో తెలపాలని తోటి రైతుల సహకారంతో సుమారు 6 గంటల పాటు నిరసన వ్యక్తం చేసాడు.దీంతో సమాచారం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ వి.సురేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకోగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని పంపిస్తే దిగుమతి కాకపోవడానికి గల కారణాలు ఏంటో తెలపాలని,ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేసిన తప్పిదానికి రైతుకు శిక్ష ఏంటని రైతులు ప్రశ్నించారు.అంతేకాకుండా గ్రామంలోని దొడ్డు రకం ధాన్యం పండించిన రైతులకు కనీస సమాచారం లేకుండా క్వింటాకు 9 నుంచి 10 కేజీల వరకు కోత విధించారని తెలిపారు.దీంతో స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ ధాన్యం దిగుమతి కాకపోవడానికి గల కారణం అకాల వర్షాల వలన ధాన్యంలో తేమశాతం పెరగడమేనని,పరిశీలించకుండా పంపించినందుకు కొనుగోలు కేంద్ర నిర్వాహకుడే బాధ్యత తీసుకొని ధాన్యాన్ని పంపించేలా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చాడు.దొడ్డు రకం ధాన్యం కోత విషయంలో జెసి గారితో మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. తాహసిల్దార్ సురేష్ కుమార్ తనకున్న వాక్చాతుర్యంతో పేపర్తో సమాధానం ఇస్తానంటూ మాటలతో రైతులను శాంతింప పరిచారు కానీ ధాన్యం లారీ దిగుమతి కాకపోవటం వెనుక ఉన్న కారకులు ఎవరో తెలపకపోవడం, ఎవరికైనా చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కాక కనీసం జిల్లా కలెక్టర్ సారైనా స్పందించాలని రైతులు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ హయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది

## -మోటాపురంలో బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

## -మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొం డపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు.మండలం లోని మోటాపురం లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ జిల్లా నాయకులు కోడలి గోవిందరావు,బొడ్డు బొందయ్య,మండల నాయకులు వెంకన్న,వాసు,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం



**వైరా సూర్యం మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా వైరా పట్టణం పాత శివాలయం రోడ్డు నుండి కొత్త బస్టాండ్ వరకు ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాలు విజయవంతం సాధించినందుకు భారత సైన్యానిపకి మద్దతుగా తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ బండారు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గంలో చెందిన ప్రముఖులు రాజకీయ నాయకులు వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని రకాల అని వర్గాలు చెందిన జాతివాదులందరూ ఈ కార్యక్రమంలో మువెన్న జెండాలతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర రావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ వైరా రూరల్ అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్ జూలూరుపాడు అధ్యక్షులు భూక్య రమేష్ కొవ్వూరు నాగేశ్వరావు, బండారు భాస్కర్ లక్ష్మీ నరసయ్య కాపా మురళీకృష్ణ, టిడిపి నాయకులు చెరుకూరి చలపతి, కిలారు సురేందర్ మన్నేపల్లి ప్రదీప్ సిపిఐ నాయకులు మిట్టపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు

# గౌడ వసతి గృహాం శంఖుస్థాపన కు తరలిరావాలి

## -తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రఘునాధపాలెం లో గౌడ వసతి గృహాం నిర్మాణ శంఖుస్థాపన కు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ నెల 29 న రఘునాధపాలెం లో అంగరంగ వైభవంగా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘం బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.ఇటీవల మృతి చెందిన కాసాని వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మార్కం లింగయ్య,బొల్లగాని శ్రీనివాస్,వంశీ,జెర్రిపోతుల సత్యనారాయణ,ఎడవల్లి హుస్సేన్,పోలంపల్లి నాగేశ్వరరావు, చింతలపాటి భాస్కర్, కాసాని సతీష్,బొమ్మగాని పుల్లయ్య,గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్, గుణగంటి రామ్మూర్తి బండి పహులత తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సక్రమం కాదు**
**-బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిమెంట్,ఐరన్,ఇసుక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు.వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను సోమవారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసిన లబ్దిదారులు ధరల వలన సంతోషంగా లేరని అన్నారు. విపరీతంగా పెరిగిన ధరలతో ఇళ్ల నిర్మాణం కష్టమేనని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇసుక,సిమెంట్,ఐరన్ సబ్సిడీ పై అందించాలని కోరారు.అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సక్రమంగా లేదని అన్నారు. అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు ఎంపిక జరిగిందని అన్నారు.అదే విదంగా రాజీవ్ యువ వికాసం పథకం అర్హత కలిగిన వారికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు,మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు,రాజా,రామకృష్ణ,కళంగి వెంకటేశ్వర్లు,గోపి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## "గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**– భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )–**

సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా కార్యాలయానికి వివిధ సమస్య లతో వచ్చిన భాదితుల సమస్య లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ అడిగి తేలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.

## పూర్వ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

-మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల పూర్వ విద్యార్థులకు ఉన్నతి పౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ టి బాలరాజు సోమవారం ఒక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించిన 18 నిండి 25 సంవత్సరాల విద్యార్థులకు శిక్షణా ఏర్పాటు చేస్తున్నామని, టెన్త్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, డిగ్రీ ఫైనల్ ఇయర్, విద్యార్థులు అర్హులన్నారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు 45 రోజులు శిక్షణ ఇచ్చి అనంతరం మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారాన్నారు. ఆసక్తిగల పూర్వ విద్యార్థులు ఈనెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఏమైనా వివరాల కొరకు 9959226851 ను సంప్రదించాలన్నారు.

## శవాలతో కూడా యుద్ధం చేస్తారా?
## శవాలను చూస్తే కూడా అంత భయమా...?

**– సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజావంథా)**




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ మృతి చెంది ఆరు రోజులైనా బంధువులకు వారి మృత దేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యాబట్టారు.ఈరోజు ఖమ్మంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రలకు చెందిన వారి మృత దేహాలను అప్పగించడానికి ఆరు రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్లు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలిసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వాసించేలా ఉందని ఆరోపించారు.మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దందకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యము ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పీపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు.సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యగారిని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు.

అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలను, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు

# మంజూరు పత్రాల పంపిణీ విషయంలో వివాదం...!



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని చెన్నారం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పత్రాలను పంపిణీ సందర్భంలో కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు కార్యక్రమం చేపట్టారు.ఈ క్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులను కాకుండా...మరియు మాజీ ప్రజాప్రతినిధులను కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్ షేక్, మస్తాన్,సోసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు తదితరులు సంబంధిత అధికారులను నిలదీ శారు. ప్రోటోకాల్ ప్రకారం వేదిక పై నాయకులను అహ్వానించాలని చెప్పటంతో అదే మాదిరిగా మరోమారు పిలవటంతో వివాదం సదుమణిగింది. అనంతరం లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించారు.ఈ హౌసింగ్ ఏఈ లింగ,పంచాయతీ కార్యదర్శి ఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్- బండారు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు పిఏసిఎస్ నందు సోమవారం రైతలకు జిలుగులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఏడిఏ. స్వర్ణ విజయ్ చంద్ర, సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి.సుధాకర్ రెడ్డి, ఏవో.బి. సాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు అని ఇతర వనరుల పనితీరు మరియు సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది.అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని, పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చాలా ముఖ్యమైన అంశం అని అన్నారు.రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలతో రైతులకు సరిపడా విత్తనాలను సరఫరా చేస్తామని దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు,జానీ పాషా, దేవరకొండ శ్రీనివాసరావు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## 29న స్వరమాధురి సంగీత విభావరి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

నటరత్న ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 29న గురువారం సాయంత్రం ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం కళా వేదికగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరుగుతుందని అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు , ఆరేపల్లి పున్నయ్య తెలిపారు . సోమవారం ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు . సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు అంతర్జాతీయ గాయని మాలతి , గాన విరాట్ పున్నయ్య , విలక్షణ గాయని స్వప్న , బహుగళ గాయకుడు శేఖర్ బాబు , మధుర గాయని కీర్తన , గాన కిరీటి ఇశ్రాయేలు , మోజీలక్ష్మణ్ , ఝాన్సీ , పావని తమ గీతాలతో అలరించనున్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో పురుషోత్తమరావు , పున్నయ్య , విద్యాసాగర్ , శేఖర్ బాబు పాల్గొన్నారు .